క్లుప్తంగా

జాగరణ ఉత్సవాలు ప్రారంభం



గరగ నృత్యాలు చేస్తున్న కళాకారులు

ఆలమూరు: సంధిపూడిలో ఉన్న శ్రీరావులమ్మ అమ్మవారి జాగరణ మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ నెల ఎనిమిదిన జరిగే తీర్థ మహోత్సవాలను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన గరగ నృత్యాలు భక్తులను అలరించాయి. కోనసీమ ప్రాంతానికి చెందిన మహిళలు ప్రదర్శించిన సంప్రదాయ గరగ నృత్యాలు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా గరగ రూపంలో ఉన్న అమ్మవారు ఇంటింటికీ దర్శనమిచ్చారు.

సీఎం జగన్‌తోనే సంక్షేమ ఫలాలు



మోరిపోడులో పార్టీలో చేరిన మహిళలకు కండువాలు వేస్తున్న రాజేశ్వరరావు

సఖినేటిపల్లి: సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉంటేనే పేదలకు సంక్షేమ ఫలాలు అందుతాయని వైఎస్సార్ సీపీ రాజోలు మాజీ కో–ఆర్డినేటర్ బొంతు రాజేశ్వరరావు అన్నారు. బుధవారం రాత్రి మోరిపోడు రంపాలమ్మ గుడి వద్ద ప్రతిపక్ష పార్టీలకు చెందిన అగ్నికుల క్షత్రియ సామాజిక వర్గానికి చెందిన మహిళలు, నాయకులు వైఎస్సార్ సీపీలో చేరారు. వీరికి రాజేశ్వరరావు పార్టీ కండువాలు వేసి, సాదరంగా ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి గొల్లపల్లి సూర్యారావు, ఎంపీ అభ్యర్థి రాపాక వరప్రసాదరావుకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి నెగ్గించాలని కోరారు.

విద్యుత్ సరఫరా నిలిపివేత

అయినవిల్లి: మండలంలోని మాగం, కె.జగన్నాథపురం, వారవారిపేట, క్రాప, పోతుకుర్రు గ్రామాలకు శుక్రవారం విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్టు ఏపీఈపీడీసీఎల్ ఈఈ ఎం.రవికుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 వరకూ సరఫరా ఉండదన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్‌ను పునరుద్ధరించాలి

మామిడికుదురు: పాశర్లపూడిలంక పితానివారి మెరకలో ఐదు రోజుల క్రితం కాలిపోయిన సింగిల్ ఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్‌ను పునరుద్ధరించాలని స్థానిక మహిళలు గురువారం కోరారు. తక్షణం సమస్యను పరిష్కరించాలన్నారు.

పేదల ప్రగతికి ప్రతిరూపం జగన్

- వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి, ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి
- మందపల్లి, ఏనుగులమహల్ గ్రామాల్లో విస్తృత ప్రచారం
- తిలకం దిద్ది.. మహిళల హారతులు, అడుగడుగునా బ్రహ్మరథం



మందపల్లిలో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న చిర్ల జగ్గిరెడ్డి



రావులపాడు ఎన్నికల ప్రచారంలో మహిళలను ఓట్లు అభ్యర్థిస్తున్న జగ్గిరెడ్డి

కొత్తపేట: గడచిన ఐదేళ్లలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించి, వారి ప్రగతికి ప్రతిరూపంగా నిలిచారని వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. గురువారం మందపల్లి, కొత్తపేట శివారు ఏనుగుల మహల్ గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. తొలుత పార్టీ శ్రేణులు, అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున మోటార్ సైకిళ్లతో మందపల్లి పెద్ద వంతెన వద్దకు తరలివెళ్లి జగ్గిరెడ్డికి ఘన స్వాగతం పలికారు. అక్కడ అంజేయస్వామి, గ్రామ దేవత అంకాలమ్మ తల్లి ఆలయంలో జగ్గిరెడ్డి ప్రత్యేక పూజలు చేసి, ప్రచారం ప్రారంభించారు. భారీ ఎత్తున బాణసంచా కాల్చి, పూలమాలలతో ముంచెత్తి, జగ్గిరెడ్డికి బ్రహ్మరథం పట్టారు. మహిళలు జగ్గిరెడ్డికి తిలకం దిద్ది, స్వీట్లు తినిపించారు. ప్రధాన గ్రామాల్లో ప్రచార రథంపై రోడ్ షో నిర్వహించగా, ఇతర రోడ్లలో మోటార్ సైకిల్‌పైనా, పాదయాత్ర ద్వారా ప్రజలకు అభివాదం చేస్తూ జగ్గిరెడ్డి ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే మాట తప్పని, మడమ తిప్పని నాయకుడు ఎవరైనా ఉన్నారంటే అది దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ అని, ఆయన స్ఫూర్తితో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తండ్రిని మించిన తనయుడిగా, పేద, సామాన్య వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పథకాలను పంచారన్నారు. దాదాపు ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరిందన్నారు. ఐదేళ్లు పార్టీ రహితంగా పథకాలు అమలు చేసి, సుపరిపాలన సాగించిన వైఎస్సార్ సీపీకి ఓట్లు వేసి ఇక్కడ తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, తద్వారా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రి పట్టం కట్టాలని కోరారు. అలాగే అమలాపురం పార్లమెంట్ అభ్యర్థి రాపాక వరప్రసాద్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు. అముడ చైర్మన్ గొల్లపల్లి డేవిడ్‌రాజు, ఎంపీపీ మార్గన గంగాధరరావు, జెడ్పీటీసీ గూడపాటి రమాదేవి, వీడీసీ కన్వీనర్ సాదు చెంచయ్య, శనైశ్చర దేవస్థానం మాజీ చైర్మన్ సలాది బాబ్జి, మండల సేవాదళ్ అధ్యక్షుడు గైడపాటి ప్రవీణ్‌కుమార్, మండల మహిళా విభాగం అధ్యక్షురాలు పోతుల చంద్రావతి, పార్టీ గ్రామ అధ్యక్షుడు అడపా దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

జోరుగా జగ్గిరెడ్డి ఎన్నికల ప్రచారం

రావులపాలెం: హ్యాట్రిక్ విజయం దిశగా వైఎస్సార్ సీపీ కొత్తపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చిర్ల జగ్గిరెడ్డి దూసుకుపోతున్నారు. గురువారం రావులపాలెం మండలం రావులపాడు, వెదిరేశ్వరం శివారు జగ్గిరెడ్డి కాలనీ, దేవరపల్లి శివారు పెంకులపాటి గురువు, ఊబలంక గ్రామాల్లో ఎన్నికల ప్రచారం జోరుగా నిర్వహించారు. ఎన్నికల ప్రచార రథంపై ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. పలుచోట్ల కిందకు దిగి స్థానికులను పలకరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అభివృద్ధి, సంక్షేమాన్ని అందిస్తున్న వైఎస్సార్ సీపీని గెలిపించాలని కోరారు. ప్రచార రథం ముందు పార్టీ శ్రేణులు భారీ ర్యాలీగా కదిలారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని, ఎమ్మెల్యే అభ్యర్థి జగ్గిరెడ్డిని ఎన్నికల్లో తిరిగి గెలిపించుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా జగ్గిరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో 17 వేలకు పైగా ఇళ్ల స్థలాలిచ్చి, ఇంకా అర్హత ఉన్న వారికి 2024లో అందిస్తామని హామీ ఇచ్చారు. టీడీపీ కూటమి నాయకులు జగన్ హామీలను కాపీ కొట్టి, మోసపూరిత హామీలు ఎన్నిచ్చినా ప్రజలు వారిని నమ్మే పరిస్థితి లేదన్నారు. జెడ్పీటీసీ కుడుపూడి శ్రీనివాసరావు, నాయకులు మట్టా బాబ్జీ, మట్టా సత్యదేవి, దిడ్ల కిషోర్, దండు వెంకట సుబ్రహ్మణ్యవర్మ, మల్లిడి రామిరెడ్డి, కొవ్వూరి దుర్గారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మైక్ సెట్టింగ్ వాహనానికి మంటలు

మండుటెండను సైతం లెక్కచేయకుండా ప్రచారం నిర్వహిస్తుండగా రావులపాడు గ్రామంలో ప్రచార రథానికి ముందు వెళ్తున్న మైక్ సెట్టింగ్ వాహనంలో షార్ట్‌సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగి, వాహనానికి మంటలు అంటుకున్నాయి. కార్యకర్తలు, స్థానికులు నీళ్లు కుమ్మరించి మంటలను అదుపు చేశారు. సౌండ్ బాక్సులు, వాహనం కాలిపోయాయి, ఎవరికీ అపాయం జరగలేదు. వాహనాన్ని పక్కన పెట్టి జగ్గిరెడ్డి ప్రచారంలో ముందుకు సాగారు.

కైలాస భూమికి రూ.లక్ష విరాళం

కొత్తపేట: దివంగత మాజీ ఎంపీపీ సలాది స్వామి నాయుడు 20వ వర్ధంతి సందర్భంగా పలువురు నాయకులు ఘనంగా నివాళులర్పించారు. సలాది కుమారుడు రామకృష్ణ స్వగృహం వద్ద గురువారం నిర్వహించిన కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి చల్లా ప్రభాకరరావు, ప్రముఖ అంతర్జాతీయ శిల్పి డి.రాజ్‌కుమార్ వుడయార్, రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ సభ్యుడు నంబూరి రెడ్డియ్యతో పాటు, ఇతర పార్టీల నేతలు ఆకుల రామకృష్ణ, బండారు శ్రీనివాసరావు తదితరులు స్వామి నాయుడు చిత్రపటానికి నివాళులర్పించారు. అసంపూర్తిగా ఉన్న స్థానిక కైలాస భూమి అభివృద్ధికి, ఫ్రీజర్ బాక్సు కొనుగోలుకు సలాది రామకృష్ణ సోదరులు రూ.లక్ష విరాళాన్ని కైలాసభూమి నిర్మాణకర్త నంబూరి రెడ్డియ్యకు అందజేశారు. మండల సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షుడు నెల్లి లక్ష్మీపతిరావు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు దర్భాల రామకృష్ణ, మాజీ సర్పంచ్ చింతం కృష్ణ, శనైశ్చర స్వామి దేవస్థాన మాజీ చైర్మన్ బండారు సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్ల రాజీనామా

మామిడికుదురు: అప్పనపల్లి గ్రామ సచివాలయం–1, 2 పరిధిలో పని చేస్తున్న 29 మంది వలంటీర్లు గురువారం రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలను పంచాయతీ కార్యదర్శి సూర్యనారాయణరాజుకు అందజేశారు. పి.గన్నవరం అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి విప్పర్తి వేణుగోపాలరావు, ఎంపీ అభ్యర్థి రాపాక వరప్రసాదరావు గెలుపునకు తామంతా ఇంటింటికీ తిరిగి ప్రచారం చేస్తామన్నారు. తమందరి లక్ష్యం జగన్ సీఎం కావడమేనని వలంటీర్లు స్పష్టం చేశారు.

మలికిపురం: మండలంలోని గుడిమెళ్లంక గ్రామంలో 28 మంది వలంటీర్లు గురువారం రాజీనామా చేశారు. వీరంతా స్వయంగా ఎంపీడీఓ ముత్యం వీరాస్వామి నాయుడుకు తమ రాజీనామా పత్రాలను అందించారు. వీరి రాజీనామాలను ఆమోదించినట్టు ఎంపీడీఓ తెలిపారు.

పి.గన్నవరం: ముంగండపాలెం, ఆర్.ఏనుగుపల్లి సచివాలయాల్లోని తొమ్మిది మంది వలంటీర్లు గురువారం రాజీనామా చేశారు. తమ రాజీనామా పత్రాలను ఎంపీడీఓ సీహెచ్.త్రిశూల పాణికి అందజేశారు. పేదల సంక్షేమం కోసం పాటుపడుతున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి మద్దతుగా పనిచేస్తామని వారు తెలిపారు.

జగన్‌ను మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలి



ఎల్.గన్నవరంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న విప్పర్తి వేణుగోపాలరావు

వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి విప్పర్తి

పి.గన్నవరం: ప్రస్తుతం అమలవుతున్న సంక్షేమ పథకాలు కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓట్లేసి, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని పి.గన్నవరం అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి విప్పర్తి వేణుగోపాలరావు అన్నారు. మండలంలోని ఎల్.గన్నవరంలో గురువారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఓటర్లను కలుసుకుని ఫ్యాన్ గుర్తుకు ఓట్లేసి తనను, ఎంపీ అభ్యర్థి రాపాక వరప్రసాద్‌ను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇవి పేదలకు, పెత్తందారులకు జరుగుతున్న పోరని అన్నారు. 2014 ఎన్నికల్లో 600కు పైగా హామీలిచ్చిన చంద్రబాబు వాటిలో ఏ ఒక్కటీ అమలు చేయకుండా ప్రజలను మోసగించారన్నారు. మళ్లీ అవే మోసపూరిత వాగ్దానాలతో వస్తున్న చంద్రబాబు, పవన్ కల్యాణ్‌కు ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నూరు శాతం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేశారని వివరించారు. ప్రజలకు మేలు చేసే జగన్‌ను గెలిపించాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే పాముల రాజేశ్వరీదేవి, పార్టీ మండల అధ్యక్షుడు నక్కా వెంకటేశ్వరరావు, రాష్ట్ర నాయకులు యన్నాబత్తుల ఆనంద్, అడ్డగళ్ల వెంకట సాయిరామ్, పితాని నర్సింహరావు, మెల్లం ప్రసాద్, ఇందుకూరి నర్సింహరాజు, గ్రామ శాఖ అధ్యక్షుడు మానుకొండ ప్రసాద్, గనిశెట్టి గణపతి, చిట్టాల వెంకన్న, పిల్లి సత్యనారాయణ, సత్తిబాబు, పోతుమూడి పెద్ద, పమ్మి అనిల్‌కుమార్, పెదపూడి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ నేతల ఇంటింటి ప్రచారం



ఆలమూరులో ఎన్నికల ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు

ఆలమూరు: కొత్తపేట నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చిర్ల జగ్గిరెడ్డి, అమలాపురం ఎంపీ అభ్యర్థి రాపాక వరప్రసాద్ విజయాన్ని కాంక్షిస్తూ మండలంలోని వివిధ గ్రామాల్లో పార్టీ శ్రేణులు చేపట్టిన ప్రచారానికి విశేష ఆదరణ లభిస్తోంది. ఆయా గ్రామాల పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు బుధవారం రాత్రి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నిరుపేదల అభ్యున్నతికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించిన నవరత్నాల పథకాల కొనసాగింపు, మహిళలకు కలిగే ప్రయోజనాలను వివరించారు. మాజీ సీఎం చంద్రబాబు మోసపూరిత వాగ్దానాలను నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి



నగరంలో విద్యార్థులను సన్మానిస్తున్న వేదిక ప్రతినిధులు

మామిడికుదురు: విద్యార్థులు కష్టపడి చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని దళిత చైతన్య వేదిక వ్యవస్థాపకుడు బత్తుల మురళీకృష్ణ, సమన్వయకర్త బత్తుల జనార్దనరావు అన్నారు. పదో తరగతి పరీక్షల్లో మండల టాపర్లుగా నిలిచిన విద్యార్థులు బొంతు హర్షిత, దేవ రిషిత, దేవ లక్ష్మీప్రవీణను గురువారం నగరం భారత్‌నగర్‌లో దళిత చైతన్య వేదిక ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయ సాధనకు విద్యార్థులు పునరంకితం కావాలని అభిలషించారు. కార్యక్రమంలో వేదిక ప్రతినిధులు పాలమూరి శ్యామ్‌బాబు, జిల్లెళ్ల వినోద్‌బాబు, బొడ్డపల్లి పుల్లయ్య పాల్గొన్నారు.

ఏబీవీపీ ఆధ్వర్యంలో..

మలికిపురం: పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఏబీవీపీ ఆధ్వర్యంలో స్థానిక ఏఎఫ్‌డీటీ ప్రభుత్వ ఎయిడెడ్ కళాశాలలో సన్మానించారు. విద్యార్థులు కోటిపల్లి స్నేహశ్రీ, అడబాల జగతి, గంటి దేవి, జి.జ్యోత్స్నశ్రీ కర్రి ధాత్రిజ, ఎం.నాగలక్ష్మి, ఎం.మీనాక్షి, ఎస్.శ్రీదేవి, అడబాల సూర్య నాగదేవి కీర్తన, అడబాల నాగవెంకట సత్యశివాని, యడ్ల పూజిత న్మయిని సత్కరించారు. కార్యక్రమంలో ఎంఈఓ ఎం.విజయశ్రీ, హెచ్‌ఎం చింతా బాల చింతామణి, సంఘ నాయకులు పాల్గొన్నారు.

ఆచరణాత్మక హామీలతోనే మేనిఫెస్టో



అంతర్వేదిపాలెంలో ప్రచార యాత్ర నిర్వహిస్తున్న గొల్లపల్లి. చిత్రంలో రాజేశ్వరరావు



సోంపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న గొల్లపల్లి సూర్యారావు

సఖినేటిపల్లి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆచరణ సాధ్యమైన హామీలతోనే ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేశారని వైఎస్సార్ సీపీ రాజోలు అసెంబ్లీ అభ్యర్థి గొల్లపల్లి సూర్యారావు అన్నారు. అరచేతిలో స్వర్గం చూపెట్టి చంద్రబాబు సూపర్ సిక్స్ అంటూ ప్రజలను దగా చేసేందుకు ప్రయత్నిస్తున్నట్టు విమర్శించారు. గురువారం పార్టీ మాజీ కో–ఆర్డినేటర్ బొంతు రాజేశ్వరరావుతో కలిసి గొల్లపల్లి రెండో విడతగా చేపట్టిన ప్రచార యాత్రకు ప్రజల నుంచి విశేష స్పందన వచ్చింది. యాత్ర పొడవునా ప్రజలకు అభివాదం చేస్తూ, ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి, జగనన్నను మళ్లీ సీఎం చేసుకోవాలంటూ గొల్లపల్లి ఓటర్లను అభ్యర్థించారు. తొలుత అంతర్వేదిపాలెంలో మాజీ సర్పంచ్ ఈద రవిరెడ్డి ఇంటి వద్ద ప్రచార యాత్రను గొల్లపల్లి ప్రారంభించారు. రాష్ట్ర రాజకీయాల్లో సీఎం జగన్‌నే ఓ నమ్మకమని, సంకల్పం, నిబద్ధతతో గత మేనిఫెస్టోలో 99 శాతం హామీలు నెరవేర్చి, పాత పథకాలు కొనసాగిస్తూనే, వాటిని మరింత విస్తరించారన్నారు. ఈ ప్రచార యాత్ర శృంగవరప్పాడు, కేశవదాసుపాలెం, మోరి, మోరిపోడు, ఉయ్యూరువారి మెరక, టేకిశెట్టిపాలెం మీదుగా అప్పనరామునిలంక వరకూ సాగింది. ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు, ఎంపీ అభ్యర్థిగా రాపాక వరప్రసాదరావుకు ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. పార్టీ మండల అధ్యక్షుడు కుసుమ చంద్రశేఖర్, రాష్ట్ర కార్యదర్శి జంపన బుజ్జిరాజు, జెడ్పీటీసీ దొండపాటి అన్నపూర్ణ, ఎంపీపీ వీరా మల్లిబాబు, వైస్ ఎంపీపీ రాపాక దీవెనకుమారి, సర్పంచ్‌లు నల్లి లీలావతి, ఓగూరి రత్నకుమారి, ఇందుకూరి సుబ్బరాజు, ఎంపీటీసీలు మందపాటి రత్నం, కోనపల్లి భవాని, యెనుముల కొండమ్మ, గుబ్బల అంజి, కొల్లాబత్తుల నాని, మహిళా ప్రతినిధి పెదపాటి నాగలక్ష్మి, డాక్టర్ ఆర్.పద్మరాజు, నాయకులు సరెళ్ల విజయ్‌ప్రసాద్, నల్లి త్రిమూర్తులు, నల్లి సురేంద్ర, తోటి జాన్‌బాబు, నల్లి సుధీర్, కోనపల్లి వెంకటేశ్వరరావు, మందపాటి సత్యనారాయణ, నల్లి డేవిడ్, దొంగ నాగసత్యనారాయణ, నల్లి మోహన్, చింతా పండు, తాడి సహదేవ్, నల్లి ప్రేమానందం, పి.భగవాన్ శ్రీనివాస్, రావి త్రిమూర్తులు, కె.చిట్టిబాబు, వై.చిట్టిబాబు, గన్నాబత్తుల సత్యనారాయణ, కోన ప్రభాకర్ పాల్గొన్నారు.

ప్రతి ఇంటా సంక్షేమం.. ప్రతి గ్రామం సుభిక్షం

రాజోలు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రతి ఇంటా సంక్షేమం, ప్రతి గ్రామం సుభిక్షంగా మారిందని రాజోలు అసెంబ్లీ వైఎస్సార్ సీపీ అభ్యర్థి గొల్లపల్లి సూర్యారావు అన్నారు. సోంపల్లి గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. సర్పంచ్, పార్టీ మండల అధ్యక్షుడు కట్టా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గొల్లపల్లి ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. అన్ని సామాజిక వర్గాలను ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి పథంలో నిలిపిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. బీసీ సంఘ నాయకులు చెల్లుబోయిన రాంబాబు, బొమ్మిడి వెంకటేష్, తిరుమాని రాజు, కట్టా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు వల్ల పెన్షన్‌దారులకు ఇబ్బందులు

మామిడికుదురు: ప్రతి నెలా ఒకటో తేదీన ఇంటికి వచ్చి పెన్షన్ ఇచ్చే వలంటీర్లపై ఫిర్యాదులు చేసి పెన్షన్‌దారులను చంద్రబాబు ఇబ్బందులకు గురిచేశారని గొల్లపల్లి సూర్యారావు విమర్శించారు. ఆయన కొమరాడ గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్ సీపీ సంక్షేమ పథకాలను వివరించారు. ప్రజలను మభ్యపెట్టి, అధికారంలోకి రావాలని టీడీపీ, జనసేన పార్టీలు కుట్రలు పన్నుతున్నాయని ఆరోపించారు. వైఎస్సార్ సీపీ పథకాల పేర్లు మార్చి కొత్తగా చూపిస్తున్నారని ఎద్దేవా చేశారు. ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటేసి ఎంపీ అభ్యర్థి రాపాక వరప్రసాదరావుతో పాటు, తనను గెలిపించాలని కోరారు. పార్టీ నేతలు బొలిశెట్టి భగవాన్, సూరిశెట్టి బాబి, కడలి నాగరాజు, వలవల సత్యమూర్తి, వలవల పెదబాబు, యెరుబండి సూరిబాబు, చేట్ల సత్యనారాయణ, చింతా భాస్కరరావు, వెంకటేశ్వరరావు, ఎండీవై షరీఫ్, కుసుమ శ్రీధర్ పాల్గొన్నారు.